11వ రోజు

పైకి కనిపించే ప్రవర్తన వెనుక ఉన్న అసలు సమస్య

మార్కు 7:14-23

కంఠస్థ వాక్యం: మార్కు 7:16

"లోపలినుండి బయలు వెళ్లునవే మనుష్యుని అపవిత్రునిగా చేయుననెను."

1. నేను మాటిమాటికి ఎదుర్కొంటున్న పోరాటం?

⇒ మీ జీవితంలో మళ్లీ మళ్లీ కనిపిస్తున్న ఒక పోరాటం గురించి ఆలోచించండి.

⇒ అది కోపం, అసూయ, ఇతరుల గురించి మాట్లాడటం, కఠినమైన మాటలు, భయం, గర్వం, అబద్ధం, చెడు కోరికలు, చెడు తలంపులు, చెడు మాటలు, చెడు చూపులు, పోల్చుకోవడం లేదా అన్నీ నా నియంత్రణలోనే ఉండాలనే భావం కావచ్చు.

⇒ **ప్రార్థన :**

2. దాని వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి?

⇒ యేసు ఇలా అన్నాడు: "లోపలినుండి, అనగా మనుష్యుల హృదయములోనుండి..." - మార్కు 7:21

⇒ కొద్దిసేపు నిశ్శబ్దంగా మీ హృదయాన్ని పరిశీలించండి.

⇒ ఈ పోరాటాన్ని నా హృదయంలో ఏది కలుగజేస్తుంది?

⇒ భయమా? గర్వమా? గాయమా? అభద్రతా భావమా? అసూయా? తప్పైన కోరికా? ఇతరుల మెప్పు కావాలనే ఆశా? అన్నీ నా నియంత్రణలో ఉండాలనే తపనా?

3. దేవుడు నాకు ఏమి చూపిస్తున్నారు?

⇒ నేను దీనిని ఎలా ఆపాలి అని మాత్రమే కాదు గాని ఈ విధముగా ప్రశ్నించుకోండి:

⇒ “యేసయ్యా, నా హృదయం గురించి నీవు నాకు ఏమి చూపిస్తున్నావు?”

4. నేను ఏ సత్యాన్ని గుర్తుంచుకోవాలి?

⇒ ఈ వాక్యాన్ని పూర్తి చేయండి:

⇒ “__________________________ అని నమ్మడం బదులు, నేను గుర్తుంచుకోవలసిన సత్యం...”

గుర్తుంచుకోవలసిన మూడు అడుగులు

లోతుగా చూడు

⇒ పైకి కనిపిస్తున్న ప్రవర్తనను మాత్రమే చూడకు.

మూలాన్ని కనుగొను

⇒ దాన్ని లోపల ఏది పెంచుతోందో పరిశీలించు.

ఆ సమస్యను దేవుని దగ్గరకు తీసుకురా

⇒ నీ హృదయాన్ని మార్చమని ఆయనను అడుగు.

నా ప్రార్థన

యేసయ్యా, నా జీవితంలో పైకి కనిపిస్తున్న వాటి వెనుక నిజంగా ఏమి జరుగుతుందో నాకు చూపించు. ఇతరులను లేదా పరిస్థితులను మాత్రమే నిందించకుండా నా హృదయాన్ని నిజాయితీగా చూసుకోవడానికి సహాయం చేయు. నేను పదేపదే ఎదుర్కొంటున్న పోరాటాల మూలాన్ని నాకు చూపించు. నా హృదయంలో జరుగుతున్నదాన్ని మార్చి, విధేయతలో ఒక నిజమైన అడుగు వేయడానికి నాకు సహాయం చేయు. నన్ను లోపల నుండి బయటకు మార్చు. ఆమెన్.